సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర చేనేత జౌళి శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ

పాదుపు నిధితో ఆర్థిక భరోసా

- రాష్ట్ర చేనేత జౌళి శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 8 : చేనేత అభయ హస్తం పథకంలో భాగంగా పొదుపు నిధికి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, పరిశీలన చేసి పనిచేసే వారికి మాత్రమే ఆర్‌డీ-1 ఖాతాను ప్రారంభిస్తామని రాష్ట్ర చేనేత జౌళి శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ అన్నారు. భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని చేనేత డై హౌస్ భవన్‌లో శనివారం చేనేత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పొదుపు నిధి పథకం రెండేండ్ల కాలం ఉంటుందని, చేనేత కార్మికుడు రూ.1200, అనుబంధ కార్మికుడు రూ. 600లను ప్రతి నెలా 15వ తేదీ లోపు ఆర్‌డీ ఖాతాలో జమ చేయాలని సూచించారు. ప్రభుత్వం తన వాటాగా 16% జమ చేస్తుందని చెప్పారు. సభ్యుడు తన వాటాను మూడు నెలలు చెల్లించకపోతే డిఫాల్టర్‌గా పరిగణిస్తారని, లబ్ధిదారుడు మరణిస్తే నామిని, చట్ట పరంగా వర్తించే వారికి డబ్బు చెల్లిస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 7500 జియో ట్యాగ్ కలిగిన మగ్గాలున్నాయని, దరఖాస్తులను పరిశీలించి ఆర్‌డీ-1 అకౌంట్ ఓపెన్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంగం పర్సన్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు, ఏడీఓ బాలమోహన్‌రెడ్డి, చేనేత సహకార సంఘం మేనేజర్ రుద్ర ఆంజనేయులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, చేనేత కార్మిక సంగం అధ్యక్షుడు అంకం పాండు, రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షుడు రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

పీడీ భావనకు డాక్టరేట్

డాక్టరేట్ అందుకుంటున్న అన్నలూరి భావన

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 8 : మండలంలోని దండు మల్కాపురం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన పీడీ అన్నలూరి భావన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పాలమూరు మాజీ వైస్ ఛాన్సలర్ ఎల్‌బీ లక్ష్మీకాంత్ రాథోడ్ మార్గ దర్శకత్వంలో డాక్టరేట్ పొందారు. దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామానికి చెందిన భావన హైస్కూల్ బాలికలకు శిక్షణ, ఆటల్లో మెరుగు పర్చడం అనే అంశంపై డాక్టరేట్ పొందినట్లు ఆమె తెలిపారు. తన శిక్షణలో 50 మంది విద్యార్థులు జాతీయ, 100కుపైగా విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు భావన పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్

సమస్యలపై పోరాటం చేయాలి : సీపీఎం

వలిగొండ, ఫిబ్రవరి 8 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ అన్నారు. మండల కేంద్రంలోని శివశక్తి ఫంక్షన్ హాల్‌లో శనివారం సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలబడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నిజమైన అర్హులు, నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాల్‌రాజు, సీపీఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యుడు పైళ్ల గణపతిరెడ్డి, ఈర్లపల్లి సత్తయ్య, కొమ్మిడి లక్ష్మారెడ్డి, కళ్లెం సుదర్శన్‌రెడ్డి, మెరుగు వెంకటేశం, కూరశ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెంటయ్య

మహాధర్నాను విజయవంతం చేయాలి : పెంటయ్య

రామన్నపేట, ఫిబ్రవరి 8 : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను నిరసిస్తూ ఈనెల 10వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని రైతుసంఘ జిల్లా ఉపాధ్యక్షుడు జెల్లెల పెంటయ్య అన్నారు. సీపీఎం పార్టీ కార్యాలయంలో శనివారం ప్రజా సంఘాల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 8మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు మంత్రులున్నా రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని మండి పడ్డారు.

ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు గొరిగె సోములు, కందుల హన్మంతు, బావండ్లపల్లి బాలరాజు, మేడి గణేశ్ పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలను అందిస్తున్న మండల వైద్యాధికారి రవీణా

నోటు పుస్తకాలు పంపిణీ

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 8 : మండలంలోని తుంబావి తండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మండల వైద్యాధికారి రవీణా శనివారం నోటు పుస్తకాలు, స్టేషనరీ అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం రమాదేవి, హెచ్ం దోర్నాల రాము, ఉపాధ్యాయులు ప్రభాకర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

రామన్నపేట, ఫిబ్రవరి 8 : పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం సైబర్ నేరాలు, గంజాయి, మత్తు పదార్థాలపై ఏఎస్ఐ సురేందర్ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది అజ్మత్, కృష్ణమూర్తి ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ సురేందర్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిబంధనలు పాటించాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 8 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, సెక్టార్ అధికారులకు శనివారం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శిక్షణ కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. ఓటును ఎలా రికార్డు చేయాలి, ఓటరు వివరాలు ఎలా నమోదు చేయాలి తదితర అంశాలపై పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. నిబంధనలు పాటిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కడా కూడా అవకతవకలు జరుగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా లెవల్ మానిటరింగ్ ట్రైనర్స్ కడారి నర్సిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన ప్రిసైడింగ్ అధికారులు

ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేయాలి : అదనపు కలెక్టర్

యాసంగి ధాన్యం సేకరణకు సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో శనివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో సుమారు 2,75,000 ఎకరాల వరిపంట సాగు చేసినందున 7 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రానుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు 4,50,000 టన్నుల ధాన్యం రానున్నట్లు అంచనా వేశారు. అనంతరం రైస్ మిల్లర్లతో ధాన్యం సమావేశం ఏర్పాటు చేసి మిల్లర్లు తమ వద్ద ఉన్న ప్రభుత్వ ధాన్యానికి సంబంధించి సీఎంఆర్ వేగంగా చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

పాతగుట్టలో ధ్వజారోహణం

పాతగుట్టలో గరుత్మంతుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆలయ ప్రధానార్చకుడు కాండూరి వేంకటాచార్యులు

యాదగిరిగట్ట, ఫిబ్రవరి 8: యాదగిరిగుట్టలోని పాతగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. భేరిపూజ, గరుత్మంతుడితో దేవతాహ్వాన తంతును సంప్రదాయబద్ధంగా జరిపారు. ఆదివారం స్వామి వారు పెళ్లికొడుకుగా ముస్తాబు కానున్నారు. ఈ వేడుకల్లో ఆలయ అనువంశికధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్ రావు, డీఈఓ దోర్భల భాస్కర్‌శర్మ, ఏఈఓ, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేడు రాత్రి ఎదుర్కోలు మహోత్సవం నిర్వహిస్తారు. ఉదయం 9 గంటలకు హవనం, సింహ వాహనసేవ, సాయంత్రం 6 గంటలకు హవనం, రాత్రి 7.30 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తారు. రాత్రికి స్వామివారు అశ్వవాహన సేవలో ఊరేగనున్నారు. అనంతరం విహహ నిశ్చయ ఘడియలు ఖరారును రాత్రి 9 నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలి : వెంకటేశ్

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 8 : పట్టణంలోని 16వ వార్డులో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్ డిమాండ్ చేశారు. శనివారం ఆ వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్బన్ కాలనీ సమస్యలకు నిలయంగా మారిందని, ఎన్నికల కోసం వీధిలైట్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించి కోడ్ రాగానే మధ్యలో నిలిపి వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంట్రాక్టర్లు, వార్డు మాజీ ప్రజాప్రతినిధులు కమీషన్లు తీసుకుని పనులను పూర్తి చేయకుండా మధ్యలో వదిలేశారని ఆరోపించారు. డ్రైనేజీ పనులను పూర్తి చేసి కాలనీని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.సాజిద్, షేక్ రియాజ్, ఎండి.నిహాల్, షాహిద్, మసూద్ పాల్గొన్నారు.

బస్సు ఢీకొని వృద్ధుడి మృతి

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 8 : పట్టణంలో శనివారం ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మండలంలోని మన్నెవారిపంపు గ్రామానికి చెందిన గుండ్ల ఎల్లారెడ్డి (68) వ్యక్తిగత పని నిమిత్తం కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్‌కు బైక్‌పై వెళ్తున్నాడు. పట్టణ ప్రధాన రహదారిలోని గాంధీ పార్కు రోడ్డు మార్గంలో వెళ్తుండగా పాత బస్టాండ్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు బైక్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఎల్లారెడ్డి తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో ఏరియా దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతుడి కుమారుడు గుండ్ల నర్సిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కుమారస్వామి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎల్లారెడ్డి కండ్లను (రెటినా) కుటుంబ సభ్యుల అనుమతి మేరకు హైదరాబాద్‌లోని ఎల్‌వీప్రసాద్ కంటి దవాఖానా డాక్టర్లు సేకరించారు.

బెల్ట్ షాప్ నిర్వాహకుడిపై కేసు

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 8 : మండలంలోని తంగడపల్లి గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తూ అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఉష్కాగుల కృష్ణపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. కృష్ణకు చెందిన వేంకటేశ్వర కిరాణ దుకాణంలో పది ఫుల్‌బాటిళ్లు, ఎనిమిది బీర్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కారు పల్టీ.. పలువురికి గాయాలు

వలిగొండ, ఫిబ్రవరి 8 : మండలంలోని నర్సయ్యగూడెం గ్రామ పరిధిలో శనివారం కారు పల్టీ కొట్టడంతో పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. హైదారాబాద్ బోడుప్పల్‌కు చెందిన కరీం, మిధులారెడ్డి, కందుల శ్రీనివాస్, మాధవ్, మధుసూదన్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. వీరు 5గురు కలిసి వ్యక్తిగత పని నిమిత్తం మోత్కూర్ వచ్చి తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా నర్సయ్యగూడెం గ్రామ శివారులోకి రాగానే కారు కల్వర్టును ఢీకొట్టి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో మాధవ్, మధుసూదన్‌కు గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

ఆత్మకూరు(ఎం) ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

తుర్కపల్లి : ముల్కలపల్లి జడ్పీహెచ్ఎస్‌లో..

స్వపరిపాలన దినోత్సవం

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 8 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒక్క రోజు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్ఎం కె.మహదేవ్‌రెడ్డి బహుమతులు అందించారు.

తుర్కపల్లి : మండలంలోని ముల్కలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని బీఎన్ తిమ్మాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.

కార్యక్రమంలో హెచ్ఎం రచ్చ మల్లికార్జున్, ఉపాధ్యాయులు ఎస్, యాదగిరి, ఎం, వెంకటేశ్వర్లు, అడ్డగుల్ల రమేశ్, కున్సోత్ విజయకుమార్, దుగ్యాల రమేశ్, కందుల ఉపేందర్, అంగోత్ బాలాజీ, ఫాతిమా, రత్నజ, సంజీవ, అరుణ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాల హెచ్ఎం మిర్యాల దామోదర్, ఉపాధ్యాయులు ముక్కాం ల లింగమల్లు, గాదె వెంకటేశ్వర్లు, బండారు మల్లయ్య, కనపర్తి కవిత, దీరావత్ తిరుపతి, కృష్ణవేణి పాల్గొన్నారు.

భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో..

మోత్కూరు : పాటిమట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

బీబీనగర్ మండలం చిన్నరావులపల్లిలో అంజిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేస్తున్న రేషన్ డీలర్ల సంఘం సభ్యులు

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 8 : మండల కేంద్రానికి చెందిన కోరె మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ అదే గ్రామానికి చెందిన యాస గోవర్ధన్‌రెడ్డి మన ఆత్మకూరు(ఎం) వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందించారు. స్పందించిన దాతలు తమకు తోచిన సాయం చేయడంతో మొత్తం రూ.38,851 రూపాయలను సేకరించి శనివారం మృతుడి కుటుంబానికి అందించారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

ఆత్మకూరు(ఎం) మండలంలోని కాప్రాయపల్లికి చెందిన కొంగరి నర్సింహ, పల్లెర్లలో కొమ్ము నర్సింహ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి రూ. 10 వేలను అందించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు శనివారం ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాంబోజు భానుప్రకాశ్, బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి, మైసయ్య, నరేందర్ రెడ్డి, రామ్ లక్ష్మణ్, జాని, విజయ్, వీరారెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌కు..

బీబీనగర్ : మండలంలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బద్దం అంజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శనివారం రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ అంజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘం తరపున కుటుంబ సభ్యులకు రూ.50 వేల ఆర్థికసాయం అందించారు. ఎలుగల రాజయ్య, ఉమదర్శన్‌రెడ్డి, సంజీవరావు, అనురాధ, తీళ్ల ఉమారాణి, బాలమని, బాలూ నాయక్ పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్‌గా చింతల

చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న దామోదర్‌రెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 8 : పట్టణ సింగిల్ విండో చైర్మన్‌గా శనివారం చింతల దామోదర్‌రెడ్డి మరోసారి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ట్రిబ్యునల్ కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య చైర్మన్‌గా ఉండగా.. శుక్రవారం హైకోర్టు స్టే ఇవ్వడంతో చింతల తిరిగి బాధ్యతలు స్వీకరించారు. మాజీ జడ్పటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, గిర్కాటి నిరంజన్‌గౌడ్, సుర్వి మల్లేశం, ఏనుగు మాధవరెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చెరువులో కొనసాగుతున్న గాలింపు

పడవల ద్వారా బీబీనగర్ పెద్దచెరువులో గాలింపు చర్యలు చేపడుతున్న పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది

బీబీనగర్, ఫిబ్రవరి 8 : మండల కేంద్రంలోని పెద్ద చెరువులో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు. వివరాల ప్రకారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఫిర్జాదిగూడకు చెందిన చంద్రయ్య (59) వ్యక్తి డయాలసిస్‌తో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం బీబీనగర్ ఎయిమ్స్‌కు వచ్చి వెళ్తుంటాడు. బుధవారం కూడా చికిత్స కోసం అని ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీబీనగర్ పెద్ద చెరువు కట్టపై చెప్పులు, బట్టలు ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు అవి చంద్రయ్యవేనని గుర్తించగా చెరువులో దూకాడేమోననే అనుమానంతో ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం నుంచి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

విద్యార్థుల పరిశోధనాభివృద్ధికి సెమినార్లు దోహదం

ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్

సెమినార్‌లో మాట్లాడుతున్న వీసీ అల్తాఫ్ హుస్సేన్

రామగిరి, ఫిబ్రవరి 8 : విద్యార్థుల పరిశోధనాభివృద్ధికి సెమినార్లు దోహదం చేస్తాయని మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. ఎంజీయూ అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం వర్సిటీలో జరిగిన ఎకనామిక్ అసోసియేషన్ 9వ వార్షిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిశోధనపై దృష్టి సారించాలని, ఆ దిశగా నైపుణ్యాలు మెరుగు పర్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ రాష్ట్రంలో భూ వినియోగం, పారిశ్రామిక అభివృద్ధి, పర్యావరణ మార్పు, పునరుత్పాదక వనరులు అనే అంశబూలపై విశ్వవిద్యాలయాల పరిశోధకులు తమ పరిశోధనలను నిర్వహించాలని సూచించారు. తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కట్టా ముత్యంరెడ్డి, సెక్రటరీ బి. వెంకటేశ్వర్‌రావు మాట్లాడారు. అనంతరం నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ మాజీ వీసీ జంధ్యాల బాలగంగాధర్ తిలక్ 'దశాబ్ద కాలంలో రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధి' అనే అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంజీయూ అర్థశాస్త్ర విభాగ అధిపతి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ, సెస్ డైరెక్టర్ ఆచార్య రేవతి, చిట్టేడు కృష్ణారెడ్డి, కేవీ శశిధర్, డాక్టర్ పాండరయ్య, సైదులు, వివిధ యూనివర్సిల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామోత్సవంతో నేడు చెర్వుగట్టు జాతర ముగింపు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 8 : చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పార్వతీ పరమేశ్వరులను అశ్వ వాహనంపై ఊరేగించారు. అనంతరం మహా మండపం వద్ద 108 కళశాలతో అభిషేకం నిర్వహించారు. స్వామివారికి వైభవంగా పుష్పోత్సవం ఏకాంత సేవలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం గ్రామోత్సవం నిర్వహించనున్నారు. చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో గజవాహనంపై స్వామివారి ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్‌చార్జి ఈఓ నవీన్, ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ తెలిపారు.

పజ్జూరులో గుప్త నిధుల కోసం తవ్వకాలు

తిప్పర్తి, ఫిబ్రవరి 8: మండలంలోని పజ్జూరు గ్రామ శివారులో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధులకోసం త్వకాలు జరిపారు. శనివారం ఉద యం పొలాలకు వెళ్తున్న రైతులు దీనిని గుర్తించి మాజీ సర్పంచ్ మొయిజ్‌కు సమాచారం అం దించారు. దాంతో ఆయనతో పాటు గ్రామస్తులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మొయిజ్ మాట్లాడుతూ గ్రామ శివారులో ఉన్న నాగశిల విగ్రహం తొలగించి ఆ ప్రాంతంలో తవ్వకాలు జరిపినట్లు గుర్తించామన్నారు. విషయమై ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తామన్నారు.